
మైనార్టీ నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

## బీఆర్‌ఎస్ పాలనలోనే మైనార్టీలకు నాణ్యమైన విద్య

**మాది చేతల ప్రభుత్వం : ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్**

**పార్టీలో పలువురి చేరిక.. కండువా కప్పి ఆహ్వానం**

జగిత్యాల, అక్టోబర్ 20: మైనార్టీలకు ప్రభుత్వం నాణ్యమైన విద్యను అందిస్తున్నదని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మైనార్టీ నాయకులు, యువకులు 50 మంది మైనార్టీ పార్టీ అధ్యక్షుడు ముజ్జు ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరారు. మోతె రోడ్డులోని జగిత్యాల బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రంలో 2 లక్షల 13వేల మందికి షాదీ ముబారక్ చెక్కులు అందించామని అన్నారు. 204 మైనార్టీ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించామని చెప్పారు. జిల్లాలో 5 మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కాలేజీ ఉండగా 3200 మంది విద్యార్థులకు విద్య సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఒక్కో విద్యార్థిపై రూ.లక్ష పైగా ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. మైనార్టీలకు రూ. 20 లక్షల స్కాలర్ షిప్ అందిస్తూ విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్ షిప్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో వెయ్యికి పైగా గురుకులాలు ఏర్పాటు చేసుకున్నామని వెల్లడించారు. 25 లక్షల మందికి, గురుకులాల్లో 8 లక్షల మందికి సన్న బియ్యంతో భోజనం అందిస్తున్నామని వెల్లడించారు. గురుకుల విద్యార్థులకు క్రీడా, ఎంసెట్, ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత కోచింగ్ అందిస్తున్నామన్నారు. గతంలో మైనార్టీలను ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం మాత్రమే వాడుకున్నారని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ చేతల ప్రభుత్వం అని, మాటల ప్రభుత్వం కాదని ఉద్ఘాటించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు గట్టు సతీశ్, మైనార్టీ అధ్యక్షుడు అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, అమీన్, ఫారుక్, పిన్ను, కమల్ తదితరులు పాల్గొన్నారు.

### ఓటు హక్కుపై అవగాహన


మోహన్‌రావుపేటలో ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్న కళాకారులు

కోరుట్ల రూరల్, అక్టోబర్ 20: మోహన్‌రావుపేట గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆటపాటల ద్వారా ఓటు హక్కుపై గ్రామస్తులకు శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాస్, బీఎల్‌వోలు, కళాకారులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

### ఉరేసుకొని యువకుడి ఆత్మహత్య

మారుతీనగర్, అక్టోబర్ 20: పట్టణంలోని గాజులపేటకు చెందిన ఎక్కల్‌దేవి విశాల్(27) అనే యువకుడు శుక్రవారం ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన ఎక్కల్‌దేవి రఘువీర్ కుమారుడు హైదరాబాద్‌లో ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో వర్క్ ఫ్రమ్ హోం చేస్తున్నాడు. ఈ క్రమంలో విశాల్ మానసిక వేదనకు గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యానుకు ఉరివేసుకొన్నాడు. కాగా అతడికి ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. తండ్రి రఘువీర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చిరంజీవి వివరించారు.

### వేంపేటలో బెల్టు దుకాణంపై పోలీసుల దాడి

మెట్‌పల్లి రూరల్, అక్టోబర్ 20: మెట్‌పల్లి మండలం వేంపేట గ్రామంలో మద్యం బెల్టు దుకాణంపై పోలీసులు శుక్రవారం రాత్రి దాడి చేశారు. ఎస్ఐ చిరంజీవి తెలిపిన వివరాల ప్రకారం.. ముందస్తు సమాచారం మేరకు వేంపేటలోని పల్లి శేఖర్‌గౌడ్ నిర్వహిస్తున్న బెల్టు దుకాణంపై దాడి చేసినట్లు తెలిపారు. దుకాణంలోని రూ.7,250 విలువ చేసే 12 లీటర్ల విస్కీ బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు పేర్కొన్నారు. అలాగే నిర్వాహకుడిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## బీఆర్‌ఎస్ బలోపేతానికి కృషి చేయాలి

**కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్**

**బీజేపీ నుంచి పలువురు పార్టీలో చేరిక**

మల్లాపూర్, అక్టోబర్ 20: రాఘవపేట గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు శుక్రవారం కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్ల ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా నూతనంగా చేరిన కార్యకర్తలకు సంజయ్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, కార్యకర్తలకు తగిన గుర్తింపు ఉంటుందని తెలిపారు. ఇక్కడ మండలాధ్యక్షుడు తోట శ్రీనివాస్, మాజీ డైరెక్టర్ ఏనుగు లక్ష్మారెడ్డి, నాయకులు ఆకుల రాకేశ్, చిట్యాల సునీల్, సూది విజయ్, మోహన్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.


నూతనంగా చేరిన కార్యకర్తలతో సంజయ్ కల్వకుంట్ల


మల్లాపూర్: సంగెం-శ్రీరాంపూర్‌లో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు


కథలాపూర్: గంభీర్‌పూర్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని కోరుతున్న ఎంపీపీ రేవతి

# గ్రామాల్లో బీఆర్‌ఎస్ ప్రచార జోరు


కథలాపూర్ : బీఆర్ఎస్‌కు మద్దతుగా జై తెలంగాణ అంటూ నినాదాలు చేస్తున్న గౌడ సంఘం సభ్యులు

- కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని నాయకుల ప్రచారం
- అయితుపల్లిలో కొప్పుల ఈశ్వర్, గంభీర్‌పూర్‌లో చల్మెడ లక్ష్మీ నర్సింహారావు,
- సంగెం-శ్రీరాంపూర్‌లో సంజయ్‌కు ఓటు వేయాలని శ్రేణుల ఇంటింటా ప్రచారం

పెగడపల్లి, అక్టోబర్ 20: గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకుల ప్రచారం జోరుగా సాగుతోంది. అయితుపల్లి గ్రామంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపట్టారు. ధర్మపురి ఎమ్మెల్యేగా కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ, ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి పనులపై ఇంటింటి ప్రచారం చేపట్టారు. దీంతో పాటు పెగడపల్లి మండల కేంద్రంలో పార్టీ నాయకులు మంత్రి ఈశ్వర్‌కు మద్దతుగా 5వ వార్డులో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో సర్పంచులు మేర్గు శ్రీనివాస్, జిట్టబోయిన కొండయ్య, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు ఉప్పుగండ్ల నరేందర్‌రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఎండీ రహీం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పలుమారు విజయ్ యాదవ్, తడగొండ సాగర్, పెగడపల్లి పట్టణ అధ్యక్షుడు బోగ లక్ష్మీనారాయణ, గ్రామ అధ్యక్షుడు ద్యావ వెంకట్‌రెడ్డి, నాయకులు గోలి సంజీవరెడ్డి, ఎండీ జానీపాషా, వడియాల గోపాల్‌రెడ్డి, జెరిపోతుల శ్రీనివాస్, చీమల తిరుపతి, బొమ్మెన బాబు, పలుమారు నర్సయ్య తదితరులున్నారు.

వెల్గటూర్, అక్టోబర్ 20: ధర్మపురి నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బుచ్చిలింగం కోరారు. శుక్రవారం ఎండపల్లి మండలంలోని పడకల్‌లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో ఆయన సమావేశమై మాట్లాడుతూ, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ కంది లావణ్య-విష్ణు, పార్టీ మండల అధ్యక్షుడు మాదాసు సత్తయ్య, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మేకల అంజి, నాయకులు రాజేశం, స్వామి, వరప్రసాద్, నర్సయ్య పాల్గొన్నారు.

కథలాపూర్, అక్టోబర్ 20: గంభీర్‌పూర్ గ్రామంలో ఇంటింటా ప్రచారంలో భాగంగా కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి చల్మెడను గెలిపించాలని కోరారు. ఎంపీపీ జవ్వాజి రేవతి. శుక్రవారం గ్రామంలోని ఇంటింటా తిరుగుతూ ప్రజలకు ప్రభుత్వ పథకాలను వివరిస్తూ సీఎం కేసీఆర్ సారుకు అండగా ఉండాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేస్తే కేసీఆర్ మూడో సారి సీఎం అవుతారని ప్రజలకు వివరించారు. ఆమె వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

మల్లాపూర్, అక్టోబర్ 20: సంగెం-శ్రీరాంపూర్ గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సంజయ్ కల్వకుంట్లను గెలిపించాలని కోరుతూ శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా యువకులు, మహిళలకు బీఆర్ఎస్ ప్రభుత్వం అందించిన పథకాలను వివరించడంతో పాటు, రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓట్లు వేసి సంజయ్‌ను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఇక్కడ నాయకులు ఎల్క కమలాకర్, బెజ్జారపు సాయికుమార్, సురేశ్, అన్వేశ్, బాబన్న, అరుణ్, సంజీవ్‌రెడ్డి, సాజన్, కుమార్, మహేందర్, శ్రీను, దశాగౌడ్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

### దుంపేటలో కుల సంఘాల తీర్మానం

కథలాపూర్, అక్టోబర్ 20: దుంపేట గ్రామంలో బీఆర్ఎస్‌కు మద్దతుగా శుక్రవారం మూడు కుల సంఘాలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. గ్రామానికి చెందిన గౌడ, రజక(చాకలి), ఒడ్డెర కులసంఘాల సభ్యులు శుక్రవారం సమావేశమై బీఆర్ఎస్‌కు అండగా ఉంటామని, కారు గుర్తుకు ఓటు వేసి వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని తీర్మానం చేసుకున్నారు. మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి సమక్షంతో కుల సంఘాలు ఈ తీర్మానం చేశాయి. ఈ సందర్భంగా బాపురెడ్డి మాట్లాడుతూ.. అన్ని వర్గాల అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేశారని, కుల సంఘాలకు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని, కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. అనంతరం ఇంటింటా ప్రచారం చేశారు. ఆయనవెంట జడ్పీటీసీ నాగం భూమయ్య, నాయకులు గుండారపు గంగాధర్, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ రఫీ, జెల్ల వేణుగోపాల్‌యాదవ్, మిట్టపెల్లి గంగారెడ్డి, భూపెల్లి రాకేశ్, ఉడుగుల ఓంకార్, తీగల మల్లేశం, ఆకుల లక్ష్మీనర్సయ్య, వనిగారపు జలపతి, అల్లకట్ల శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.


వెల్గటూర్: పడకల్‌లో పథకాలను వివరిస్తున్న పార్టీ ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు బుచ్చిలింగం


పెగడపల్లి : ఐతుపల్లిలో దివ్యాంగుడిని ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు